ChimataMusic.com

మావా మావా మావా.. మావా మావా మావా..

చిత్రం: మంచి మనసులు (1984)

పాడినవారు: ఘంటసాల, జమునా రాణి

గీత రచయిత: కొసరాజు రాఘవయ్య చౌదరి

సంగీతం: K V మహదేవన్

పల్లవి:

ఆమె: మావా మావా మావా.. మావా మావా మావా..
అతడు: ఏమే ఏమే భామా?? ఏమే ఏమే భామా??

ఆమె: పట్టుకుంటె కందిపోవు పండు వంటి చిన్నదుంటె, చుట్టు చుట్టు తిరుగుతారు మర్యాదా??
పట్టుకుంటె కందిపోవు పండు వంటి చిన్నదుంటె, చుట్టు చుట్టు తిరుగుతారు మర్యాదా??
తాళి కట్టకుండ ముట్టుకుంటె తప్పగాదా??

మావ మావా మావా.. మావ మావా మావా!!

అతడు: వాలు వాలు చూపులతో గాలమేసి లాగి లాగి ప్రేమలోకి దింపువాళ్ళు మీరు కాదా??
ఓహో..
వాలు వాలు చూపులతో గాలమేసి లాగి లాగి ప్రేమలోకి దింపువాళ్ళు మీరు కాదా??
చెయ్యి వెయ్యబోతె బెదురుతారు వింతగాదా??

ఏమే ఏమే భామా?? ఏమే ఏమే భామా??

చరణం 1:

ఆమె: నీవాళ్ళు నావాళ్ళు రాకనే.. మనకు నెత్తి మీద అక్షింతలు పడకనే..
నీవాళ్ళు నావాళ్ళు రాకనే.. మనకు నెత్తి మీద అక్షింతలు పడకనే!!

సిగ్గు దాచి.. అతడు: ఓహో..

సిగ్గు దాచి.. ఒకరొకరు సిగను పూలు కట్టుకోని టింగు రంగయంటు ఊరు తిరగొచ్చునా??
లోకం తెలుసుకోక మగవాళ్ళు మెలగొచ్చునా??

మావ.. మావా మావా.. మావా మావా మావా!!

చరణం 2:

ఆమె: హూయ్ హూయ్ హూయ్..
అతడు: హూయ్ హూయ్ హూయ్..

అతడు: కళ్ళు కళ్ళు కలుసుకోను రాకముందే..
అహ కప్పుకున్న సిగ్గు జారిపోక ముందే..

కళ్ళు కళ్ళు కలుసుకోను రాకముందే..
అహ కప్పుకున్న సిగ్గు జారిపోక ముందే!!

మాయజేసి.. ఆమె: ఒహో.. మరులు గొల్పి.. ఆమె: ఒహో
మాయజేసి మరులు గొల్పి మాటలోన మాటగల్పి..
మధురమైన మా మనసు దోచవచ్చునా??
నీవు మర్మమెరిగి ఈ మాట అడగవచ్చునా??

ఏమే ఏమే భామా?? ఏమే ఏమే భామా??

చరణం 3:

ఆమె: పడుచు పిల్ల కంట పడితె వెంట బడుదురు..
అబ్బో వలపంతా వలకబోసి ఆశ పెడుదురు..

పడుచు పిల్ల కంట పడితె వెంట బడుదురు..
అబ్బో వలపంతా వలకబోసి ఆశ పెడుదురు!!

పువ్వు మీద.. అతడు: ఒహో..
పువ్వు పువ్వు మీద వాలు పోతు తేనెటీగ వంటి మగవాళ్ళ జిత్తులన్ని తెలుసులేవయ్య..

మా పుట్టి ముంచు కథలన్నీ విన్నామయ్యా!!

మావ.. మావా మావా.. మావా మావా మావా..

చరణం 4:

ఆమె: హెూయ్ హెూయ్ హెూయ్..
అతడు: హెూయ్ హెూయ్ హెూయ్..

అతడు: కొత్త కొత్త మోజుల్ని కోరు వారు..
రోజు చిత్రంగా వేషాలు మార్చువారూ..

కొత్త కొత్త మోజుల్ని కోరు వారు..
రోజు చిత్రంగా వేషాలు మార్చువారూ!!

టక్కరోళ్ళుంటారు.. టక్కులు జేస్తుంటారు..
నీవు చెప్ప మాట కూడ నిజమేనులే..
స్నేహం దూరంగా ఉన్నప్పుడే జోరవునులే!!

అవునే అవునే భామా.. అవునే అవునే భామా!!

చరణం 5:

ఆమె: కట్టుబాటు ఉండాలి.. గౌరవంగ బ్రతకాలి..
ఆత్రపడక కొంత కాలమాగుదామయా..

కట్టుబాటు ఉండాలి.. గౌరవంగ బ్రతకాలి..
ఆత్రపడక కొంత కాలమాగుదామయా!!

పెళ్ళున.. పెళ్ళైతే.. ఇద్దరికీ.. అడ్డు లేదయా!!

మావ.. మావా మావా.. మావా మావా మావా!!